

పక్కాగా రీసర్వే విధానం

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు పథకం ద్వారా నిర్వహిస్తున్న రీ సర్వే విధానం పక్కాగా పూర్తి చేయాలని సిఆండ్ డిఎం ప్రవీణ్‌కుమార్ ఐఎఎస్ నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర పాలక సంస్థ కమిషనర్, ఇతర అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సమావేశం నిర్వహించారు. నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగంలో కమిషనర్ హరిత, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇతర విభాగాల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశ మందిరంలో అడ్మిన్, వార్డు ప్లానింగ్, శానిటేషన్ వార్డు కార్యదర్శులు హాజరయ్యారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో కమిషనర్

వైసిపికి ఏమైంది..?

- ఆరుచోట్ల అసంతృప్తి జ్వాలలు
- మొన్న ముగ్గురు ఎంఎల్‌లు సస్పెన్షన్
- నేడు సుకుమార్‌రెడ్డి బహిష్కరణ
- అధిష్టానికి తలనొప్పులు

వైసిపి కంచుకోట ఇప్పుడు బీటలు బారుతోంది.. గత ఎన్నికల్లో మొత్తం అన్ని స్థానాలను సొంతం చేసుకొని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు అందుకుంది.. ఎన్నో రోజులుగా ఆపార్టీలో నెలకొన్న అసంతృప్తిని సర్దుబాటు చేయడంలో అధిష్టానం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆపార్టీ నేతలంటున్నారు. దాని కారణంగా ఇప్పుడు పార్టీకి వ్యతిరేకంగా నేతలు తయారయ్యారని చెబుతున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాల్లో ఆరుచోట్ల అసంతృప్తి జ్వాలలు రగులు తున్నాయి. ఇటీవల ఒకే రోజు ముగ్గురు ఎంఎల్‌ఎలను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన ఆపార్టీ, తాజాగా కావలి షాడో ఎంఎల్ఎ మల్లి మాల సుకుమార్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ పరిణామాలతో వైసిపి అధిష్టానం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తన వైఫ్యాలను పక్కనపెట్టి మీడియాపై అక్రమ కేసులు పెట్టడానికి ప్రాధాన్యత ఇస్తుంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపికి కడప తరువాత అంత బలమైన నాయకులు, కార్యకర్తలున్న జిల్లా నెల్లూరు. 2019 ఎన్నికల్లో ఆపార్టీ చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఏ రాజకీయపార్టీకి దక్కని సీటు ఆపార్టీకి దక్కాయి. ఇద్దరు ఎంపిలు, 10 మంది ఎంఎల్ఎలు, మేయర్, జెడ్‌పిటిసి, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసి ఒక్కటేమిటి అంతా వైసిపి మయం. ఇప్పుడు ఒక్కసారిగా ఆపార్టీలో అంసతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. ఇదేదో



మల్లెమాల సుకుమార్‌రెడ్డి (ఫైల్ ఫొటో)

ఇప్పుడు వచ్చింది కాదు. గత కొన్ని నెలలుగా నేతలు, కార్యకర్తల మధ్య ఉన్న విబేధాలను పార్టీ నేతలు, మీడియా ప్రతి సందర్భంలోనూ చెబుతోంది. నేతల మధ్య ఉన్న విబేధాలకు చక్కపెట్టడానికి అదిష్టానం ఒక్క అడుగు ముందుకేయలేదని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. దాని ఫలితంగానే ఆపార్టీకి జిల్లాలో గడ్డు పరిస్థితులు వచ్చాయి. మొత్తం 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రస్తుతం ఆరు నియోజకవర్గాల్లో అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. దాని ఫలితాలు ఇప్పుడు బయటకొస్తు న్నాయి. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి కొన్నినెలల నుంచి పార్టీలో జరుగుతోన్న సమస్యలు, పార్టీ విధానాలపై సున్నితంగా విమర్శిస్తున్నారు. ఏ రోజు ఆయను పిలిచి మాట్లాడిన పరిస్థితి లేదు. అంతే కాకుండా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆయనకు వ్యతిరేకంగా తయారు చేశారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జగన్‌కు అంత్యంత విధేయుడు. అభివృద్ధి కార్యక్రమాలు, నిధులు విడుదల, ఇతర అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సిఎం పిలిచి మాట్లాడారు. సర్దుబాటు చేసుకునే క్రమంలోనే పార్టీలోకి కొందరు వ్యక్తులు వివాదం పెద్దది చేశారని చెబుతున్నారు. ఆయన ఫోన్ ట్యాపింగ్ పేరుతో పార్టీపై విమర్శలకు దిగారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి జగన్ కుటుంబానికి ముఖ్యులే. ఆయనపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ విషయంలో అధిష్టానం పిలిచి మాట్లాడలేదు. అదే సమయంలో ఆయనకు వ్యతిరేకులు బహిరంగ విమర్శలకు దిగారు. మీడియాలో ఒకరిపై దుమ్మెత్తిపోసుకున్నారు. ఇలాంటి సమయంలోనూ అధిష్టానం జోక్యం చేసుకోలేదు. ఆయన పై వ్యతిరేకతలో టికెట్ ఇవ్వడం లేదని సిఎం మొహం మీదే చెప్పడంతో ఆయన అలకపాన్పు ఎక్కారు. చిన్న, పెద్ద కారణాలతో నేతల అసంతృప్తి వ్యక్తం చేసినా ఏ రోజు కుర్చోబెట్టి మాట్లాడలేదని, అందుకు వివాదాలు చిలికిచిలికి గాలివానగా మారాయని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ఆ కారణంగా ముగ్గురు ఎంఎల్ఎలు పార్టీకి వ్యతిరేకంగా మారారని తెలుస్తోంది. ఏ కారణం ఏదైనా ముగ్గురు ఎంఎల్ఎలను ఒకేసారి పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. అందుకు ఎంఎల్‌సి ఎన్నికలు కారణంగా చూపింది. కావలి నియోజకవర్గంలో షాడో ఎంఎల్ఎగా వ్యవహరించిన మల్లెమాల సుకుమార్‌రెడ్డి పై నాలుగు సంవత్సరాల నుంచి ప్రజల్లో వ్యతిరేకత ఉంది. ఎంఎల్ఎ ముఖ్య అనుచరుడుగా అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని పార్టీ వివిధ సర్వేల్లో తెలిసినట్లు సమాచారం. ఇటీవల కాలంలో ఎంఎల్ఎ రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి మధ్య ఆర్థికలావాదేవీల కారణంగా విబేదాలు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఆపార్టీ పెద్దలు ఏ రోజు జోక్యం చేసుకోక పోవడంతో ఇప్పుడు ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాల్సి వచ్చిం దని తెలుస్తోంది. సమస్యను ముందే గుర్తించి ఆయనను హెచ్చిరించి ఉంటే ఇప్పుడు ఇలా జరిగేది కాదని తెలుస్తోంది. ఎంఎల్ఎ, సుకుమార్ ఇద్దరు కలిసి అనేక వ్యవహారాలు నడిపి ఇప్పుడు ఒక్కరిపై చర్యలు తీసుకోవడం కావలి నియోజకవర్గం లోనూ ఇబ్బందులు రానున్నట్లు తెలుస్తోంది. గూడూరు ఎంఎల్ఎ వరప్రసాద్‌కు వ్యతిరేకంగా అక్కడ ఒక సామాజికవర్గానికి చెందిన అనేక మంది బహిరంగ విమర్శలు చేసు న్నారు. హరిచంద్రారెడ్డి , ఎంఎల్ఎ మధ్య వివాదం జరిగిన సమయం లోనూ మాట్లాడినట్లు కనిపించలేదు. అక్కడ నివురుకప్పిన నిప్పులా వివాదాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో నెల్లూరు సిటిలో అనిల్‌కుమార్‌యాదవ్ విజయం కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు దూరమయ్యారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ రూప్‌కుమార్‌యాదవ్, నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ ఎంఎల్ఎతో తాడో పేడో అంటున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. నువ్వెం తంటే నువ్వెం తంటూ కత్తులు దూసుకుంటున్నారు ఇంత పెద్ద సమస్య ఉంటే ఇప్పటి వరకు ఆ నేతలతో మాట్లాడిన సందర్భాలు లేవని సమాచారం. పది నియోజ కవర్గాల్లో ఆరు నియోజక వర్గాల్లో విబే ధాలు తారాస్థాయిలో ఉన్నట్లు తెలు స్తోంది. ముగ్గురు ఎంఎల్ఎలు, కావ లిలో సుకుమార్‌ను పార్టీ నుంచి తొలగిం చారు. ఉదయగిరి, వెంకటగిరి, నెల్లూరు రూరల్, కావలి గూ డూరు, నెల్లూరు సిటి నియోజ కవర్గాల్లో తీవ్ర స్థాయి విబేధా లున్నాయి. సంవత్సరాలు, నెలల తర బడి సమస్యలున్నా వైసిపి అదిష్టానం పట్టించుకోలేదని అందుకే జిల్లాలో పార్టీకి ఇలాంటి పరిస్థితులు వచ్చాయని, ఇలాగే ఉంటే మరికొన్ని నియోజకవర్గాల్లో ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు. సర్వేపల్లి, కోవూరు, ఆత్మకూరు, సూళ్లూరుపేటల్లో ఎంఎల్ఎలు, నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, విబేధాలు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుం టున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులను ఆపార్టీ ఏం చేసుకుందో చూడాలి.

వేమన సాహిత్యం మరువరానిది

ప్రజాశక్తి-నెల్లూరు: సరళమైన భాషతో సున్నితమైన అర్ధాన్ని చెప్పగలిగిన గొప్ప కవి వేమన అందరికీ ఆదర్శ ప్రాయుడని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ జిఎస్‌టి డాక్టర్ సి. హెచ్. ఉషా కిరణ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్ లోని ఎస్.వి.ఆర్. హైస్కూల్లో విద్యార్థులకు వేమన శతక పద్య పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకం హస్త భూషణం. వేమనను స్మరించు కుంటూ పిల్లలు ఇంత చిన్న వయసులో కవితలు రాయ డం ఎంతో ఆనందదాయకమని వివరిం చారు. స్కూల్ కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ఎంతో మంది కవులు, రచయితలు తమ సాహిత్యం ద్వారా పుస్తకాల రూపంలో ఉండడం వలన మనం అవి చదివి జ్ఞానాన్ని సంపాదించగలుగుతున్నామని వివరిం చారు. అనంతరం డాక్టర్ సి. హెచ్. ఉషా కిరణ్, కవి జంజం కోదండ రామయ్య ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, కవి కూని అంక బాబు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

"మా నమ్మకం నువ్వే జగనన్న"

ప్రజాశక్తి-పొదలకూరు: ఈ నెల ఏడో తేదీ నుంచి జరగబోయే 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సచివాలయ కన్వినర్ బచ్చల సురేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక బిట్-1 సచివాలయంలో స్థానిక వైసిపీ నాయకులు, నాలుగు సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్లతో దిశా నిర్దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగనన్న పథకానికి సంబంధించిన కిట్లు అందజే శారు. సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరు గురించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్ ను, సర్వేపల్లి నియోజకవర్గం లో మంత్రి కాకాణి ను అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాల సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తదను గుణంగా కార్య చరణ చేసుకోవా లన్నారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుని వలే పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, షేక్ అంజాద్, దాదిబత్తిన భాస్కర్ రెడ్డి, గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

విఎస్‌యు అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి విశ్వ విద్యాలయ అభివద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం ఉదయం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలోని స్వర్ణముఖి మహిళా వసతి గృహంలో నూతనంగా నిర్మించిన రెండో అంతస్తు భవనాన్ని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రా రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ అందిస్తానని, ప్రతి ఒక్క విద్యార్థి ఇక్కడి వసతులను సద్వినియోగం చేసుకొని, బాగా చదివి విద్యలోనూ, క్రీడల్లోనూ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తొలుత హాస్టల్

రెండో అంతస్తు భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి

భవనాన్ని ప్రారంభించిన మంత్రి అన్ని గదులను కలియతిరిగి పరిశీలించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ విజయ్ ఆనంద్ కుమార్ బాబు, ఆచార్యులు సుజా ఎస్ నాయర్, కిరణ్మయి, కళాశాల సిబ్బంది, మాజీ జెడ్‌పిటిసి మందల వెంకట శేషయ్య, భాస్కర్ నాయుడు, మోహన్ నాయుడు, డబ్బు గుంట వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

'సైఫుల్లా'కు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

నిరుపేద ప్రజానీకం అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించే మహోన్నతమైన వ్యక్తి షేక్ సైఫుల్లా అని, అటువంటి వ్యక్తి అడుగుజాడల్లో పయనించి ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత పనిచేయాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. మంగళవారం 54వ డివిజన్, జనార్ధన్‌రెడ్డి కాలనీలో సిపిఎం మాజీ శాఖ కార్యదర్శి షేక్ సైఫుల్లా మూడవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఎం నాయకులు షేక్ సైఫుల్లా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వైద్యశిబిరం ఏర్పాటు చేసి నిరుపేదలకు ఉచితంగా వైద్యసేవలందించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ జనార్థన్‌రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీల ఏర్పాటుకు కీలక భూమికను పోషించిన వ్యక్తి సైఫుల్లా అన్నారు. పార్టీ కార్యక్రమాలలో

మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు

క్రమం తప్పకుండ పాల్గొనే వారని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుని పోవడమే వారికి మనం ఇచ్చే నివాళి అన్నారు. వైద్య శిభిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు మాదాల రాజేష్, పెన్నా హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మూడు వందల మందికి పైగా ఈ వైద్య శిభిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి. నాగేశ్వరావు, పి.సూర్య నారాయణ, మస్తాన్‌బీ, మూలం ప్రసాద్, జాఫర్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, బాబు, జయరాం, సురేష్, బక్షు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎ కోటయ్య మృతికి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని విఆర్ఎల సంఘం మాజీ అధ్యక్షుడు అమలనాధుని కోటయ్య మంగళవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందారు. ఆయన భౌతికకాయానికి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, వ్య.కా.స.మండల నాయకులు డిఎం. రాయుడు సందర్శించి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. కుమార్ మాట్లాడుతూ కోటయ్య యూనియన్ అధ్యక్షుడుగా ఉన్నకాలంలో వీఆర్ఏల సమస్యల కోసం ఎనలేని కషి చేశారని పేర్కొన్నారు. ఆయన నేతత్వంలో అనేక మందికి వారసత్వం కింద నియమాలను ఇప్పించేందుకు కషి చేశారన్నారు. మృతుని కుటుంబానికి, విఆర్ఎ సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ప్రజాశక్తి -కందుకూరు: జగనన్న రాష్ట్రంలో కొనసాగిస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోయే సైనికులే గహసారధులని కందుకూరు పట్టణ జేసిఎస్ కో-ఆర్డినేటర్ ముప్పవరపు. కిషోర్ అన్నారు. మంగళవారం సుల్తాన్ మొహీదీన్ నగర్ సచివాలయంలో జరిగిన కన్వీనర్లు, గృహసారధులు అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతూ 7వతేది నుంచి రాష్ట్రంలో జరుగుతున్న నువ్వే మానమ్మకం జగన్ డోర్ టు డోర్ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేసిన అభివద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలును ఇంటి ఇంటికి వెళ్లి వివరించనున్నారు. జనార్దన స్వామి దేవాలయం చైర్మన్ రావులకోల్లు బ్రహ్మానందం మాట్లాడుతూ మహీధర్ రెడ్డిని కందుకూరు పట్టణంలో ఈసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగన్ మోహన్ రెడ్డిని గెలిపిస్తేనే సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ షేక్ అల్లాభక్షు అధ్యక్షత వహించగా సచివాలయం కన్వీనర్ కరేటి. సుబ్బారావు, తలపనేని. బ్రహ్మయ్య గహసారధులు షేక్. బాజీ ,షేక్ రఫీ, నూతలపాటి అశ్విని, షేక్. అన్వర్, నూతలపాటి వెంకటేశ్వర్లు, ఫఠాన్ షమీమ్ తదితరులు పాల్గొన్నారు. డోర్ స్టిక్కరును, మొబైల్ స్టిక్కరును ఆవిష్కరించారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిరంకుశ పాలనపై ప్రజలను చైతన్య పరచాలి

ప్రజాశక్తి-నెల్లూరు: కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రైతుకూలి సంఘం (ఏ.పి) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఝాన్సీ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక ఏనుగు సుందరరామిరెడ్డి ఆడిటోరియంలో రైతుకూలి సంఘం (ఏ.పి) ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహించారు. మహాసభలు ప్రారంభోత్సవానికి ముందుగా ట్రంకురోడ్డు, ఏసి బొమ్మ, కనకమహల్, గాంధీబొమ్మ, విఆర్‌సి, ఆర్‌టిసి , ఏనుగు సుందరరామిరెడ్డి ఆడిటోరియం వరకు రైతు కూలి సంఘం (ఏ.పి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సభా ప్రాంగణంలో నృత్యరూపకాలు, బాలకళాకారుల కోలాట ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ మహాసభకు రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి జి.సునీత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని రంగాలు సంక్షోభంలోకి నెట్టివేయబడ్డాయన్నారు.. అనంతరం ఏఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబు, జిల్లా నాయకులు ఎల్ లక్ష్మిరెడ్డిలు మాట్లాడుతూ రైతాంగం, కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని, అందులో భాగంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తుందన్నారు. ప్రజాతంత్ర చేనేత సంఘం నాయకులు సిహెచ్ ఓబయ్య, సండే మార్కెట్ కమిటీ నాయకులు శరవణన్, స్త్రీ విముక్తి సంఘటన జిల్లాకార్యదర్శి పి.కొండమ్మ పాల్గొన్నారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. అధ్యక్షుడుగా ఆర్.సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులుగా వి.రవీంద్ర, కార్యదర్శిగా జి.సునీత, సహాయకార్యదర్శిగా వి.వి.రమణయ్య, కోశాధికారిగా జి.కృష్ణారెడ్డి, మరో 8 మంది సభ్యులతో నూతన కమిటీని ప్రకటించారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని వియాని హోంలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు, చిన్నారులకు పండ్లు, బ్రెడ్స్, బిస్కెట్లు, చాక్‌లెట్స్ పంపిణీ చేశారు. మంగళవారం స్వచ్ఛంద సేవా సంస్థల ఆదర్శప్రాయుడు ఈవిఎస్‌నాయుడు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రూడ్స్ చారిటబుల్‌ట్రస్ట్ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా పిఎంపి అసోసియేషన్ సభ్యులు పలువురు మాట్లాడుతూ ఈవిఎస్ నాయుడు సేవలు కీర్తించదగినవన్నారు. ప్రజాసేవలకు తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారన్నారు. ఆయన స్వచ్ఛంద సేవా సంస్థలకు వెన్నుదన్నుగా నిలిచారని, ఎవరికి ఏ సహాయం కావాలన్నా ముందుండేవారని, ఒక రకంగా చెప్పాలంటే స్వచ్ఛంద సేవా సంస్థలకు చుక్కనిలా ఆయన వ్యవహరించారన్నారు. జిల్లాలో వివిధ స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని ప్రభుత్వ అధికారులతో సఖ్యతగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ, ఆరోగ్య పథకాలు ప్రజల చెంతకు చేరువయ్యే విధంగా చేయడంలో ఆయన ప్రాతినిధ్యం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ముందుగా ఈవిఎస్ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో పిఎంపి గౌరవ అధ్యక్షులు ఎ.జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, నవ్యాంధ్ర రచయితల సంఘం కార్యదర్శి రాఘవేంద్ర, విశ్రాంత ఎయస్ఐ మహబూబ్ భాష, పిఎంపి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, షేక్ సత్తార్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎస్.రాము, ఎ.విలియం, వియాని హోమ్ నిర్వాహకులు రమా సిస్టర్, పాల్గొన్నారు.

పండ్లు అందజేస్తున్న దృశ్యం

చంద్రబాబును సిఎం చేయాలి

ప్రజాశక్తి-పొదలకూరు: ప్రజల కష్టాలు తీరాలంటే రాష్ట్రంలో టీడీపీ గెలిచి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరి. మల్లికార్జున్ నాయుడు, నాయకులు బోగోలు భాస్కర్ రెడ్డి, ఆశీర్వాదం, జమీర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మారుతీ నగర్‌లో నిర్వహించిన 'ఇదేమి ఖర్మ... మన రాష్ట్రానికి' కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఈ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలను సేకరించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలు, మహిళలపై దాడులు జరుగుతున్నాయని వివరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని వివరించారు. రాష్ట్రంలో అభివద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసి, ఇదేమని ప్రశ్నిస్తున్న వారిపై కేసులు, దాడులతో కక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. నిత్యం పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు కూడా మూసి వేశారని, మూడున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ప్రజలకు ఏం చేశారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిరెళ్ల నరసింహులు యాదవ్, కొంగి.వెంకట రమణయ్య, ముక్తియార్, గురుస్వామి, డేగ హరి నారాయణ, పెంచలయ్య, గాలి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్లకార్డులు చూపుతున్న టిడిపి కార్యకర్తలు

మామిడితోటలు పరిశీలన

ప్రజాశక్తి-ఉలవపాడు: మండలంలోని కొన్ని మామిడి తోటలను ఉద్యాన అధికారి జ్యోతి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్ల తామర పురుగులు ఈ సంవత్సరం మామిడి తోటల్లో ఎక్కువ నష్టం కలిగిస్తుందన్నారు. దీనిని నివారించడానికి సోప్ 2కేజిలు, 10లీ నీటిని కలిపి వాడాలన్నారు. బవేరియా అనేనుని కూడా తామరపురుగులు అరికట్టడానికి వినియోగించొచ్చన్నారు. ఎకరానికి10లీ వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఉలవపాడు విఎఎ అజయ్, రాజుపాలెం విఎఎ ఏడుకొండలు పాల్గొన్నారు.

గుండెపోటుతో విఆర్ఎ మృతి

ప్రజాశక్తి-కందుకూరు: అకస్మాత్తుగా చనిపోయిన విఆర్ఎ అమలనాధుని కోటయ్యకు వీఆర్ఏ సంఘం అధ్యక్షులు ఎస్సీ గౌస్, వీఆర్ఏ నాయకులు జే రత్నం, కోదండో, కాంతా రావు మంగళ వారం నివాళులర్పించారు. చనిపోయిన వీఆర్ఏకు ప్రభుత్వం వైపు నుంచి అందాల్సిన సహాయాన్ని వెంటనే విడుదల చేసి వారి కుటుంబానికి చిరు ఉద్యోగులందరికీ ప్రభుత్వం మెడికల్ చెకప్‌లు చేయించాలని వీఆర్ఏ సంఘ నాయకులు ఎస్ఏ గౌస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లికార్జున రావు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.మల్లికార్జున రావు ఏకగ్రీవంగా ఎన్నిక యారు. కందుకూరు బార్ అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి ఎన్నికలు సోమవారం ఎలక్షన్ ఆఫీసర్ టి గోపాలకష్ణమూర్తి అధ్యక్షతన జరిగాయి. ఈ అధ్యక్ష ఎన్నికల్లో ఎం మల్లికార్జున్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సిహెచ్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా సయ్యద్ ముస్తాక్ రెహమాన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా టి తిరుమలరావు, లైబ్రేరియన్‌గా సిహెచ్ నాగేంద్ర శర్మ ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎలక్షన్ ఆఫీసర్ టి.గోపాలకష్ణమూర్తి తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి సహచర న్యాయవాదులు, బంధువులు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.



'అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాం'

ప్రజాశక్తి-పొదలకూరు: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతోందని.. అన్ని విధాలా అభివృద్ధి చెందే పరిస్థితిని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కల్పించారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నావూరు గ్రామంలో మంగళవారం రాత్రి ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలన్నీ మంచి ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. ఎవరో ఏదో మాట్లాడారని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో భాష మాట్లాడితే బాగుండాలని.. చెప్పే భాషా సామ్రాట్..గతంలో నిత్యం వెంకటేశ్వర స్వామి దగ్గర ఉండే రమాణ దీక్షితులను బొక్కలో వేసి నాలుగు తగిలించాలన్నారని. నేడు ఉద్యోగస్తులకు సంబంధించి మీరు జీతాలు నూకడం లేదా అని మాట్లాడారని పేర్కొన్నారు. ఇది మంచి భాషా అని ప్రశ్నించారు. గతంలో చుక్కల భూముల సమస్యను పరిష్కరించేందుకు రైతులు తిరిగి తిరిగి అలిసి, విసిగి వేసారి పోయారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వెంటనే అందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు బొడ్డు నరసింహులు, జి.గోపాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో మంత్రి కాకాణి

'ఆసరా' మూడో విడత సంబరాలు

ప్రజాశక్తి-ఉలవపాడు

సిఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత సంబరాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి హాజరయ్యారు. మండలానికి చెందిన 1221 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు 9 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ క్రాంతి పథం ఏపీఎం నవీన్, ఉలవపాడు మండల డ్వాక్రా సంఘం అధ్యక్షురాలు నాలం శైలజ, వైఎస్ఆర్ క్రాంతి పథం ఉలవపాడు మండలం సిసిలు, తహశీల్దార్ హుసేన్ బాషా, ఎంపిడిఒ చెంచమ్మ, జెసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, పంచాయతీ సర్పంచులు, బ్యాంకు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహిధర్‌రెడ్డి

ప్రజాశక్తి-గుడ్లూరు : మూడో విడత వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 8 కోట్ల 17 లక్షలు రూపాయల 1034 డ్వాక్రా పొదుపు స్వయం సహాయక సంఘాల మహిళలకి చెక్కుల ద్వారా కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మంగళవారం అందజేశారు. స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఇన్చార్జి ఏపిఎం బి నవీన్ అధ్యక్షతన మహిళా పొదుపు సంఘాల చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక మహిళల మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశంతో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా వడ్డీ రాయితీ నిధులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పులి రమేష్, జడ్పిటిసి సభ్యులు కురిసిపాటి బాపిరెడ్డి, మండల డ్వాక్రా సంఘం అధ్యక్షురాలు, డ్వాక్రా సంఘం అధ్యక్షురాలు ధన్యాసి మరియమ్మ, పెదపూడి బ్యాంకు మేనేజర్ గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్, మండల వైసీపీ నాయకులతోపాటు మండల డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటాచలం: రాష్ట్రంలోని ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇబ్బందులు పడకూడదని, ఆర్థికంగా పరిపుష్టి సాధించి, సంతోషంగా జీవించాలనే దఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దఎత్తున సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎర్రగుంట కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత రుణమాఫీ నిధులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి కాకాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మహిళలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి, మాట తప్పకుండా ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి, ఎంపీడీఓ సుస్మిత, ఎంపీపీ మంద కవిత, ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల వెంకటశేషయ్య రవికుమార్ యదవ్ మోహన్ నాయుడు, భాస్కర్ నాయుడు, ఎపిఎం అనీల, మండల స్థాయి అధికారులు, డిఆర్‌డిఏ సిబ్బంది, వివిధ పొదుపు సంఘాల్లోని మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - కావలి

కావలి ఎపిఎస్‌పిడిసిఎల్ డివిజన్ పరిధిలో కావలి రూరల్ మండలంలో గతంలో జరిగిన అవినీతి పనులపై తిరుపతి నుండి అధికారులు వచ్చి మంగళవారం కూడా తనిఖీలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎపిఎస్‌పిడిసిఎల్ కావలి డివిజన్ కార్యాలయానికి కావలి రూరల్‌లో జరిగిన 549 వర్క్ ఆర్డర్లను విచారించి, అవినీతి కనిపెట్టేందుకు, నిగ్గు తేల్చేందుకు తిరుపతి నుండి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఆపరేషన్) సి.జి. ఎం.గురవయ్య, అసెస్మెంట్ ఎస్.ఇ. ఆదిశేషయ్య, నెల్లూరు రీజనల్ ఎస్.ఇ. వెంకటసుబ్బయ్య, డి.పి.డి.ఈ.ఈ.లు జగదీష్, సుధాకర్, ఏడిఈలు వెంకట్రామిరెడ్డి, కోటేశ్వరరావు, మరో ముగ్గురు డి.ఈ.ఈ.లు, సిబ్బందితో సహా రావు వాహనాలలో వచ్చి తనిఖీలు చేపట్టారు. సంబంధిత అధికారిని విచారించారు. తుమ్మలపెంట ఎస్.ఎస్.పరిధిలో పెండింగ్‌లో ఉన్న 45 పనులను పరిశీలించడానికి తనిఖీలు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను తనిఖీ చేసి, నిగ్గుతేల్చే వరకు ఈ తనిఖీలు సాగుతాయని సంబంధిత అధికారులు తెలిపారు. తనిఖీల అనంతరం వివరాలు తెలుపగలమన్నారు.

భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణం నివాసులు కె.శ్రీనివాసరావు, కె.కనకరావు తల్లి కె.సోమరాజు 23వ వర్ధంతి సందర్భంగా మంగళవారం శివరామ సుబ్బయ్య కాలనీలో నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు చీరలు వితరణ చేయడంతోపాటు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కామేశ్వరి, రాజేష్‌కుమార్ కుమారుడు ఎస్.సిశ్వాంత్ రామ్ పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణం కాలేరుగుంట సమీపంలో ఉన్న గిరిజనులకు భోజన ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ దాతలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జులు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు రసూల్ పాల్గొని పార్టీకి సంబంధించిన టెలిగ్రామ్ బాట్ ఏవిధంగా ఉపయోగించాలో జోనల్ మీటింగ్ లో సెల్ఫ్ రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి.. పార్టీ నిర్వహించే కార్యక్రమాలు ఏ విధంగా యాప్‌లో అప్లోడ్ చేయాలి.. తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ పార్టీ కేడర్ సాంకేతిక మాధ్యమాలలో కూడా చురుగ్గా ఉండాలని తెలియజేశారు.

నేటినుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-సంగం

పెన్నా నది ఒడ్డున వెలసియున్న శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 5వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. పరశురాముడు తనతల్లి పాప పరిహారార్థం ప్రతిష్ఠించిన శివలింగం కావడంతో కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఇందుకోసం రాష్ట్ర,జి ల్లా ల నుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని అంగరంగ వైభవంగా విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్, ఎస్‌ఐ నాగార్జున రెడ్డి సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తారు.

పలుచోట్ల మూడో విడత 'ఆసరా' అందజేత



ఆసరా చెక్కును మహిళలకు అందజేస్తున్న రాజ్యసభ సభ్యులు బిఎంఆర్, ఎం ఎల్ ఎ రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం కావలి మండల పొదుపు మహిళలకు 3వ విడత వైఎస్ఆర్ ఆసరా కింద రూ.8,96,00,000 చెక్కును 1128 పొదుపు గ్రూపులలోని 12,036మంది మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని, చెక్కును పంపిణీ చేశారు. కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబురావు హాజరయ్యారు. తదుపరి వారు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పొదుపు సంఘాల సభ్యులు వైఎస్ఆర్ ఆసరా ద్వారా కలుగుతున్న లబ్ధితోపాటు, బ్యాంకు రుణం ద్వారా సమకూర్చుకుంటున్న స్వయం ఉపాధి పథకాలకు చెందిన స్టాల్స్ పరిశీలించి, మెచ్చుకున్నారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి నాయకులకు లబ్ధిదారులకు తినిపించారు. పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు, చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల డైరెక్ట్‌గా వారి ఖాతాల్లో జమచేశారని, టిడిపి పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు ఏ అభివృద్ధి పనులు చేయలేదని కేవలం శిలాఫలకాలకే పేదారని విమర్శించారు. టిడిపి ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలు 2023 సంవత్సరంలో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ శీనానాయక్, డి.ఎస్.పి వెంకటరమణ, డిఎల్‌డిఒ ఎస్.కనక దుర్గాభవాని, కావలి ఎంపిపి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, ఎంపిపి ఆలూరి కొండమ్మ, మాజీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షుడు కన్నమర్లపూడి నారాయణ, నెల్లూరు జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు, రాష్ట్ర గౌడ సంఘ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సంగంలో..

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని స్థానిక ఓ కళ్యాణ మండపంలో పొదుపు ఎపిఎం విజయలక్ష్మి వైఎస్ఆర్ ఆసరా 3వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మీ, ఎంపిడిఒ గోపి, వైసిపి నాయకులు పాల్గొని పొదుపు గ్రూపు సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎపిఎం విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 645 పొదుపు గ్రూపులకు గానూ 5 కోట్ల 11 లక్షల రూపాయలు నగదు విడుదలైందని తెలిపారు. నగదును సభ్యుల ఖాతాలలో జమ చేస్తాన్నారు. మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసిలు ఇందూధర్ రెడ్డి, దేవసహాయం, నాయకులు రఘునాథరెడ్డి, గృహసారథుల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, పట్టాభి, చందు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో పరిశీలిస్తున్న డిఇఒ గంగాభవాని

చైల్డ్ ఆశ్రమంలో డిఇఒ పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని నార్త్ ఆములూరు పంచాయతీ పరిధి గొల్లపాలెంలోని చైల్డ్ ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని ఎంఇఒ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిసారిగా ఇక్కడకు వచ్చినట్లు, విద్యార్థులకు వసతులు చాలా బాగున్నాయని కితాబిచ్చారు. ఆశ్రమానికి 10 నెలల నుండి యుఆర్ఎస్ బిల్లులు రాకపోవడంతో ఆరా తీశామని, సంబంధిత విషయంపై ప్రభుత్వానికి నివేదిక పంపి త్వరగా బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఆమెతోపాటు ఆశ్రమ నిర్వాహకులు రామచంద్ర శరత్, తదితరులున్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు మండల కార్యదర్శి బాలాజీ మంగళవారం ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలోని గదులలో పొగ వల్ల పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులు చాలా ఇబ్బంది పడ్డారని పాఠశాల మధ్యలో ఇంత చెత్త పెట్టుకొని కూడా పాఠశాల యాజమాన్యం తీరు సరైంది కాదని ఆయన తెలిపారు. ఇకనైనా ఇలాంటివి జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

7న టిడిపి విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి

7వ తేదీన జరిగే తెలుగుదేశం పార్టీ మండల, జిల్లా నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం చంచల బాబుయాదవ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 7వ తేదీ నెల్లూరులోని వేణుగోపాల్ నగర్‌లో జరిగే జోనల్ విస్తృతస్థాయి టిడిపి మండల స్థాయి జిల్లాస్థాయి నాయకులతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగిన టిడిపి విజయం తధ్దమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్నయాదవ్, రియాజ్, ఓబుల్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు ఆదినారాయణ ముదిరాజ్, మండల మాజీ ఉపాధ్యక్షులు సిహెచ్ రమణయ్య, నల్లిపోగు నరసింహులు, బొజ్జ నరసింహులు, శివకృష్ణ పాల్గొన్నారు.

తారాస్థాయికి చేరిన టిడిపిలో వర్గ విభేదాలు

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మధ్య వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని ప్రతి ఒక్కరికీ అర్థం అయ్యే విధంగా వారివారి చర్యలు కనపడుతున్నాయి. బుధవారం జరిగే తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి మనలో కేంద్రమైన కొండాపురంలో మెయిన్ రోడ్డులో వేరువేరు చోట్ల రెండు పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాలు ఒకరికి ఒకరికి ఎదురుగానే ఉన్నాయి. ఒక వర్గానికి సంబంధించిన నాయకులు ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు ఫొటోతో పాటు పలువురు రాష్ట్ర నాయకుల ఫోటోలు ఎసి ఫ్లెక్స్‌లో ఏర్పాటు చేస్తే మరో వర్గానికి చెందిన వాళ్లు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకుల ఫొటోలు వేసి ఉదయగిరి ఇన్‌ఛార్జి బొల్లినేని రామారావు ఫొటో వెయ్యకుండానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యకర్తల్లో ఎటువైపుకు వెళ్లాలో తెలియక అలజడి మొదలైంది. పార్టీ కన్వీనర్‌ను మార్చినప్పటి నుండి సాయిపేటలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుండి వర్గంగా ఉన్న వాళ్లంతా నేడు పార్టీ కార్యాలయాన్ని ఓపెన్ చేస్తే 41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే తన వ్యతిరేకతను చాటుకునేందుకు సిద్ధపడటం ఎదురెదురుగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాల్లో బుధవారం జరిగే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏమైనా అలజడులు జరుగుతాయేమో అన్న ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. ఇకనైనా జిల్లా పార్టీ యంత్రాంగం రంగంలోకి దిగి దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే పార్టీకి భారీ నష్టం జరిగే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

బాధితులను పరామర్శిస్తున్న నాయకులు

పొదలకూరు మండలం చాటగోట్ల గ్రామంలో పల్లాపు అనసూయమ్మపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మంగళవారం కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారుదీ మేరకు వారు నెల్లూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలు అనసూయమ్మను కెవిపిఎస్ నాయకులు ఆలూరు తిరుపాలు, కె.పెంచలనరసయ్య, డివిఎంసి మేంబర్ శేషం, సుదర్శన్, సిపిఎం, సిఐటియు, నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, బత్తల కిష్టయ్య, పరామర్శించి మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ పొదలకూరు మండలం చాటగొట్ల గ్రామంలో రూ.10వేల బాకీ విషయంలో పల్లాపు అనసూయమ్మపై అదే గ్రామానికి చెందిన అచ్చి ప్రభాకర్ వివస్త్రను దాడి చేయడాన్నీ కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అనసూయమ్మపై దాడి చేసిన అచ్చి ప్రభాకర్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

తాగునీటి సమస్యపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి-అల్లూరు

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీదేవి

మండలంలో వేసవికాలంలో నెలకొనే తాగునీటి సమస్యపై దృష్టి సారించాలని ఎంపిపి దర్శిగుంట శశిరేఖ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని తెలియజేశారు. అలాగే కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం శ్రమిస్తూ శాయశక్తుల కష్టపడుతున్నారని తెలిపారు. అనంతరం ఎంపిడిఒ శ్రీదేవి మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యపై ప్రధానంగా దృష్టి పెట్టి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రామాలలో ప్రజలకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ ఆధ్వర్యంలో భూ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

పాఠశాల నిర్మాణం కోసం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు దరఖాస్తు చేసుకున్న భూమిని ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారి భూ పరిశీలన చేశారు. మంగళవారం స్థానిక గండిపాలెం రోడ్డు సమీపంలోని సర్వేనెంబర్ 514/2 ఎక్కడ భూమి కోసం గాజులపల్లి భాస్కర్‌రెడ్డి దరఖాస్తు చేసుకోవడంపై అందులో భాగంగా ఈ గ్రూప్ పరిశీలన చేసినట్లు ఆమె తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, విఆర్‌ఒలు వెంకటరమణ, అనూష, సర్వేయర్లు రవి, మీరావలి పాల్గొన్నారు.

సిబ్బందిపై ఆర్‌డిఒ అసహనం

ప్రజాశక్తి-సీతారామపురం

ఎస్ఆర్ పురం తహశీల్దార్ కార్యాలయ సిబ్బందిపై ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి అసహనం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా మంగళవారం ఆర్‌డిఒ కరుణకుమారి ఆకస్మికంగా తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో ఆమె అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పలువురు అర్జిదారులు సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాసులు, విఆర్‌ఒ మనోహర్, ఎఎస్‌ఓ సతీష్ ఉన్నారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచి పోటీతత్వాన్ని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని ఎంపిడిఒ శ్రీహరి తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో ఉపకార వేతనాల కోసం ఎంపికయ్యారు. ఈ మేరకు వారిని మంగళవారం పెద్దిప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్.ఎం.ఎమ్.ఎస్. 5మంది విద్యార్థినులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటువంటి జాతీయ పోటీ పరీక్షలలో ఈ పాఠశాలకు చెందిన 5మంది విద్యార్థులు ఎంపికవడంపై ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యా యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రతివిద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. ఇటువంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటి నుంచే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో తాను ఏం కావాలనుకుంటారో దానిని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగితే ఫలితాలు వెంటే ఉంటాయన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను సులువుగా సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. బావిభారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దగలిగే శక్తి కేవలం ఉపాధ్యాయులకే ఉందన్నారు. ట్రస్ట్ చేస్తున్న ఇటువంటి సామాజికసేవా కార్యక్రమా లను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

బిఎంఆర్‌కు సత్కారం

ప్రజాశక్తి-కావలి

సయ్యద్‌ఘనిబాషాను సన్మానిస్తున్న బిఎంఆర్

స్థానిక జనతాపేటపేట బీద మస్తాన్‌రావు స్వగృహంలో మంగళవారం మొదటిగా హ్యాపీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావును దుశ్శాలువా, పూలబొకేతో ఘనంగా సత్కరించారు. తదుపరి హ్యాపీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనిబాషాను బిఎంఆర్ సత్కరించారు. ఈ సందర్భంగా బిఎంఆర్ మాట్లాడుతూ ఇటీవల విశ్వంబర చారిటబుల్ ట్రస్ట్ నెల్లూరు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సువర్ణకుమారి ఆధ్వర్యంలో ఘనిబాషా హ్యాపీ, స్వచ్ఛంద సంస్థ ద్వారా విశిష్ట సేవలు అందించినందుకు, జాతీయ సేవా పురస్కారం, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కావలిలో అన్ని స్వచ్ఛంద సంస్థలు వారి పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, చాలా అభినందనీయమని కొనియాడారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ సంస్థలకు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, హ్యాపీ సంస్థ సయ్యద్ ఘనిబాషా, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు షేక్ ఖాదర్‌బీ, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు, విజయ్ భారత్ ట్రస్ట్, కిరణ్ కుమార్, దివ్యాంగుల నేస్తం టీసీ మాల్యాద్రి, విశ్రాంత ఉప తహశీల్దార్, మొఘల్ శిరాజ్ బేగ్, జాగో, జమీర్, టైమ్ టు హెల్ప్, రమేష్, సంయుక్త సురేంద్ర, గుడ్‌మెన్ చారిటబుల్ ట్రస్ట్, బ్రహ్మయ్య, లోక్‌సత్తా, మాలకొండారెడ్డి, ప్రభయ్య, విజయ్ దేవరకొండ, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే 'సుగర్' నివారణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సుగర్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని శ్రీవారి హాస్పిటల్ అధినేత ప్రముఖ డాక్టర్ పయ్యావుల కృష్ణప్రసాద్ తెలియజేశారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు శ్రీవారి హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహన సదస్సులో డాక్టర్ మాట్లాడుతూ సుగర్ వ్యాది అన్ని రకాల వ్యాధి లక్షణాలపై ప్రభావం ఎక్కువగా చూపుతుందని కిడ్నీ, పక్ష వాతం, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందని, కావున ఈ వ్యాది వచ్చిన వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొని సకాలంలో వైద్య పరీక్షలు తీసుకొని, రోజుకు అరగంట పాటు వాకింగ్ వ్యాయామలూ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణు గోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ సి.శ్రీనివాసులు, హాస్పిటల్ మేనేజర్ దిలీప్‌యాదవ్ పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని గుండుపల్లి రెవెన్యూ పరిధిలోని బొడసిద్ధయ్యపల్లి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 160లో కొంతమేర ప్రభుత్వ పోరంబోకు భూమి కొంతమంది కబ్జా దారుల కోరల్లో చిక్కుకుంది. వివరాల్లోకి వెళితే బోడ సిద్ధయ్యపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 160లో 347 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమి ఉంది. అయితే ఈ భూమిపై కన్నేసిన కొంతమంది భూ బకాసురులు దానిలోనుండి సుమారు 15 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిని కబ్జా చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇటీవల గత ఐదు రోజుల నుండి ప్రభుత్వ భూమిని చదును చేసే పనిలో ఉన్నారు. అందులో సుమారు 5 ఎకరాలు భూమిని ఎస్‌టిలకు కేటాయించేలా నిర్ణయించుకుని మరో 10 ఎకరాల భూమిని కబ్జా చేసే పనిలో ఉన్నారు. గ్రామస్తులు, తదితరులు వ్యతిరేకించినా వారికి ఎస్‌టి కుటుంబాలను సాకుగా చూపిస్తూ భూమిని దోచుకునే పరిస్థితి నెలకొన్నది. ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు గ్రామ రెవెన్యూ అధికారికి సమాచారం తెలుపగా భూమి వద్ద చేస్తున్న పనులను నిలిపివేసి తూ.తూ.మంత్రంగా చర్యలు చేపట్టడం వల్ల పలు విమర్శలు వెలువెత్తాయి. అధికారులు పనులను ఆపినప్పుడు మాత్రమే మిన్నకుండి అధికారులు వినతిరిగిన కొద్దిసేపటికి మళ్లీ పనులను చేపట్టడం విడ్డూరం. గతంలో ప్రభుత్వ భూమిని మిషన్లతో చదును చేసి కంచి వేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇలా ప్రభుత్వ పోరంబోకు భూమిని కబ్జా చేస్తున్నా అధికారులు తెలిసి తెలియనట్లుగా వ్యవహరించడంపై గ్రామంలో చర్చలు జరుగుతున్నాయి. గతంలో కూడా కొంతమంది ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని పట్టాలు చేయించుకున్నారనే విమరలున్నాయి. ఆక్రమణలపై తగిన వారికి కావాలంటే మీరు కూడా ఆక్రమించుకోండి అంటూ కబ్జాదారులు ఉచిత సలహాలు ఇస్తున్నారని వాపోతున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారుల కోరల్లో నుండి ప్రభుత్వ పోరంబోకు భూమిని కాపాడాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు.

కబ్జా గురైన ప్రభుత్వ భూమి

పరీక్ష కేంద్రంలో సౌకర్యాలు నిల్..

ప్రజాశక్తి-నెల్లూరు : పది పరీక్షలు పక్కాగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎగ్జామినేషన్ సెంటర్లలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించామంటూ జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కలిగే విధంగా ప్రకటనలు విడుదల చేశారు. అయితే ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పది పరీక్షలు రాసేందుకు హాజరైన విద్యార్థులు మొదటి పరీక్షరోజే తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని, ఎగ్జామినేషన్ సెంటర్‌లోని గదులలోకి విపరీతంగా పొగ కమ్ముకుపోవడంతో పరీక్షను సరిగ్గా రాయలేని పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు వాపోయారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు మెండ శ్రీహర్ష ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు త్రాగునీరు అలాగే ఈ అధిక ఎండల దష్ట్యా ప్రతి గదిలో ఫ్యాన్స్ సౌకర్యం అలాగే విద్యార్థులను వదిలి అలాగే తీసుకువెళ్లడానికి వచ్చిన తల్లిదండ్రులు వేచి ఉండడానికి నీడను కూడా కల్పించాలని డిమాండ్ చేశారు.

రేపు జలదీక్ష చేపడుతున్నా : కోటంరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పొట్టేపాలెం కలుజు, ములుమూడి కలుజు వద్ద బ్రిడ్జిల నిర్మాణం, నెల్లూరు-ములుమూడి - తాటిపర్తి రోడ్డు సాధన కోసం గురువారం జలదీక్ష చేపడుతున్నట్లు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నుంచి దూరం జరిగినా, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినా, తాను ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తానన్నారు. అధికారపార్టీ ఎంఎల్‌ఎగా నాలుగేళ్ల నుంచి పోరాటం చేస్తున్నానని గుర్తు చేశారు. గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జలదీక్ష పొట్టేపాళెం కలుజువద్ద ఒక్కడినే చేపడుతున్నట్లు తెలిపారు. కలుజు సమస్యపై ఇవాళ పోరాటం చేయడం లేదని, అధికార పార్టీ ఎమ్మెల్యేగా నాలుగేళ్ల నుంచి తిరుగుతూనే ఉన్నాను. సిఎం జగన్ మోహన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లానని, మంత్రులు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగానన్నారు. 2019 జులై 25వ తేదీన ముఖ్యమంత్రిని కలిసి కలుజు నిర్మాణం కోసం వినతిపత్రం ఇచ్చానని, సిఎం సంతకం పెట్టినా ఉపయోగం లేదన్నారు. పొట్టేపాలెం కలుజు సమస్య ఒక్క రూరల్ నియోజకవర్గానిదే కాదని, కోవూరు, ఆత్మకూరు, ఉదయగిరి, సర్వేపల్లి నియోజకవర్గాలతో పాటు కడప జిల్లాకు వెళ్లే ప్రయాణికులు కలుజు వద్ద జారిపడి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం కోసం 28 కోట్లు మంజూరు చేశారన్నారు. పోలీసులకు జలదీక్ష కోసం లేఖ రాశానని ఇప్పటి వరకు అనుమతి ఇవ్వలేదన్నారు. అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా జలదీక్ష జరిగి తీరుతుందని తెలిపారు.

ANNIE BESANT COLLEGE OF EDUCATION
Near Oguru, **Kandukur** - 523105. Prakasam Dist. A.P.
Email ID: naidumalyadri1977@gmail.com
Website www.annibesationalsociety.com
(Recognised by N.C.T.E, New Delhi & Affiliated to A.N.U, Guntur, A.P.
Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible candidates for Management Quota (Cat-B and Cat-A/ left over seats (Spot Admissions) for the Academic Year 2022-23.
Category A Seats 75 & EWS-10
Category B Seats 25
Total Vacancies 110
Appy along with relevant certificates Copies should submit in the office on any working day by online in college Website/Post/mail on or before 08-04-2023 for selection of candidates.
Note: Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
Cell No: 88855 66266, 98497 11115 Secretary & Correspondent

VIVEKANANDA B.Ed COLLEGE
Near Oguru, **Kandukur** - 523105. Prakasam Dist. A.P.
Email ID: VKDRB.Ed@yahoo.com
Website www.vivekananda educational Society.com
(Recognised by N.C.T.E, New Delhi & Affiliated to A.N.U, Guntur, A.P.
Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible candidates for Management Quota (Cat-B and Cat-A/ left over seats (Spot Admissions) for the Academic Year 2022-23.
Category A Seats 73 & EWS-10
Category B Seats 25
Total Vacancies 107
Appy along with relevant certificates Copies should submit in the office on any working day by online in college Website/Post/mail on or before 08-04-2023 for selection of candidates.
Note: Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
Cell No: 98497 11115, 88855 66266 Secretary & Correspondent